'రాజ్య సంస్కరణ' ఈ-పేపర్ కోసం ఇక్కడ స్కాన్ చేయండి..

రాజ్య సంస్కరణ

TGBIL/26/A6717 RAJYA SAMSKARANA తెలుగు దినపత్రిక

www.rajyasamskarana.com

'రాజ్య సంస్కరణ' ఈ-పేపర్ కోసం ఇక్కడ స్కాన్ చేయండి..

మేడ్చల్ మల్కాజిగిరి | సంపుటి : 1 | సంచిక : 57 | ఆదివారం | 11.10.2026 | పేజీలు : 8 | వెల రూ. 2

Medchal Malkajgiri | Volume: 1 | Issue: 57 | Sunday | 11.10.2026 | Pages: 8 | Rate: 2

నెగ్గుతారా? తగ్గుతారా?

మోదీ సర్కారు మెడకు సీఈసీ గంట.. ఎటూ తేల్చుకోలేక తంటా

జ్ఞానేశ్వర్‌కు రూట్లన్నీ క్లోజ్.. ఒత్తిడితో మోదీ పీకుతారా ఫ్యూజ్..!

నిరసనలతో అట్టుడుకుతున్న పోరాటం.. ప్రతిపక్షాల చెలగాటం



ఒక నిర్ణయం తీసుకుంటే అధికార యంత్రాంగానికి తప్పుడు సంకేతాలు వెళ్తాయా? మరో నిర్ణయం తీసుకుంటే ఎన్నికల సంఘం విశ్వసనీయతపై మరిన్ని ప్రశ్నలు తలెత్తుతాయా? ఇప్పుడు ప్రధాని నరేంద్ర మోదీ సర్కారు ముందున్న అసలు సవాల్ ఇదే! కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ విషయంలో ఎదురైన రాజకీయ సంక్షోభాన్ని అధిగమించడం ఒక ఎత్తయితే..ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వ్యవహారాన్ని చక్కదిద్దడం మరో ఎత్తుగా మారింది. ఆయన రాజీనామా చేయాలంటూ ప్రతిపక్షాలు ఒత్తిడి పెంచుతున్న వేళ.. జ్ఞానేశ్‌ను కొనసాగించాలా? తప్పుకోవాల్సిన పరిస్థితి కల్పించాలా? అన్న ప్రశ్నలు బీజేపీ రాజకీయ లెక్కలను తలకిందులు చేస్తున్నాయి. కొనసాగిస్తే ఆయనపై వస్తున్న విమర్శలకు సమాధానం చెప్పుకోవాల్సిన పరిస్థితి..



ఢిల్లీ దిగ్బంధనం

- ప్రజాస్వామ్య పోరుకు పోలీసు ప్రతిబంధకాలు!
- సీఈసీ రాజీనామా డిమాండ్‌తో అట్టుడికిన హస్తిన
- జ్ఞానంతో వైదొలగాలని దేశవ్యాప్త ఆందోళనలు

రాజ్యాంగం కల్పించిన నిరసన హక్కుకు విలువ లేదా? ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే గొంతులకు చోటు లేదా? ప్రభుత్వాన్ని నిలదీస్తే నిర్బంధాలే సమాధానమా? ఎన్నికల వ్యవస్థపై అనుమానాలు వ్యక్తం చేస్తే అడ్డుగోడలే స్వాగతమా? దేశ రాజధాని ఢిల్లీలో అక్టోబర్ 10న కనిపించిన దృశ్యాలు ఇవే ప్రశ్నలను దేశం ముందు నిలబెట్టాయి. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని, ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను ఉపసంహరించుకోవాలని కోరుతూ చేపట్టిన నిరసనకు అనుమతి నిరాకరణతో మొదలైన ఉద్రిక్తత.. చివరకు రాజధాని దిగ్బంధనానికి దారితీసింది. జంతర్ మంతర్‌కు చేరకముందే నాయకులను విమానంలోనే అదుపులోకి తీసుకోవడం, వీధుల్లో బారికేడ్లు, 45 మెట్రో స్టేషన్ల మూసివేత, రైళ్ల రద్దు, ఇంటర్నెట్ ఆంక్షలు, వేలాది మంది నిర్బంధాలతో ఢిల్లీ ఉక్కు పంజరంగా మారింది. రాజకీయ నాయకుల నుంచి విద్యార్థుల వరకు, కార్యకర్తల నుంచి న్యాయవాదుల వరకు పోలీసు చర్యలను ఎదుర్కొన్నారన్న వార్తలు కలకలం రేపాయి. శాంతిభద్రతల పరిరక్షణ కోసం తీసుకున్న చర్యలని పోలీసులు చెబుతుంటే.. ప్రజాస్వామ్య గొంతును నొక్కే ప్రయత్నమని నిరసనకారులు మండిపడుతున్నారు. అసలు ఎన్నికల వ్యవస్థపై వచ్చిన ప్రశ్నలకు సమాధానాలేవీ? నిరసనను అడ్డుకోవడమే పరిష్కారమా? ప్రజాస్వామ్యంలో ప్రజల గొంతుకే ప్రమాదమైతే.. రాజ్యాంగం ఇచ్చిన హక్కులకు రక్షణ ఎక్కడ? ఢిల్లీలో జరిగిన పరిణామాల వెనుక అసలేం జరిగింది?

రేడియల్ రోడ్ టెండర్లపై గురి!



- ₹ 600 కోట్ల నష్టమని విమర్శలు
- టెండర్లు రద్దు చేయాలన్న కేటీఆర్

తెలంగాణలో రూ.3,296 కోట్ల రేడియల్ రోడ్-2 టెండర్ల వ్యవహారం రాజకీయ వివాదానికి దారితీసింది. బుద్వేల్ నుంచి కొడంగల్ వరకు గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణానికి చేపట్టిన టెండర్లలో అక్రమాలు జరిగాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఈ వ్యవహారంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలని కోరుతూ బహిరంగ లేఖ రాశారు. పనులను మూడు ప్యాకేజీలుగా విభజించి, తమకు అనుకూలమైన సంస్థలకు కట్టబెట్టారని విమర్శించారు. తక్కువ ధరకు బిడ్లు వేసిన సంస్థలను పక్కనపెట్టి, ఎక్కువ ధరలు కోట్ చేసిన కంపెనీలకు పనులు అప్పగించారని ఆరోపించారు. (వివరాలు 2లో..)`



రాహుల్-విజయ్ భేటీ

కాఫీతో రాజకీయ మైత్రి!

• చెన్నైలో గంటపాటు చర్చలు • నీలాంకరైలో ఆత్మీయ స్వాగతం

చెన్నైలో శనివారం ఆసక్తికర రాజకీయ పరిణామం చోటుచేసుకుంది. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధ్యక్షుడు, తమిళనాడు ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ సమావేశమయ్యారు. విజయ్ నివాసమైన నీలాంకరైకు చేరుకున్న రాహుల్‌కు ఆయన ఆత్మీయంగా స్వాగతం పలికారు. దాదాపు గంటపాటు సాగిన ఈ భేటీలో రాజకీయ అంశాలపై చర్చించారు. అయితే అధికారిక సమావేశం కంటే ఇద్దరు నేతల మధ్య కనిపించిన స్నేహపూర్వక వాతావరణమే అందరి దృష్టిని ఆకర్షించింది. రాజకీయ చర్చలతో పాటు వ్యక్తిగత సాన్నిహిత్యాన్ని చాటిన ఈ భేటీ సోషల్ మీడియాలోనూ ఆసక్తిని రేకెత్తించింది. (వివరాలు 3లో..)



వైభవంగా పూల పండుగకు శ్రీకారం

• రవీంద్రభారతిలో బతుకమ్మ సంబురాలు • సంప్రదాయాల నడుమ ఎంగిలిపూల బతుకమ్మ

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబరాలు హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో శనివారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలకు వందలాది మంది మహిళలు హాజరయ్యారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ పాటలు పాడుతూ ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. బతుకమ్మ పాటలతో రవీంద్రభారతి ప్రాంగణం సందడిగా మారింది. ఈ కార్యక్రమానికి మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు ముఖ్య అతిథులుగా హాజరై వేడుకలను ప్రారంభించారు. తెలంగాణ ఆడపడుచులందరికీ మంత్రులు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.



అరెస్టులతో ఉద్యమం ఆగదు

రోజూ జంతర్ మంతర్‌కు మార్చ్!

జ్ఞానేశ్ కుమార్ తొలగింపే లక్ష్యం

దేశవ్యాప్త నిరసనలకు సీజేపీ పిలుపు

ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను పదవి నుంచి తొలగించే వరకు ప్రతిరోజూ ఢిల్లీలోని జంతర్ మంతర్‌కు ర్యాలీలు నిర్వహిస్తామని కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ప్రకటించింది. ఓట్ల చోరీ, అధికార బీజేపీతో కుమ్మక్కయ్యారనే ఆరోపణలపై ఆయన రాజీనామా చేయాలని డిమాండ్ చేసింది. శనివారం ఢిల్లీలో పోలీసులు భారీగా నిరసనకారులను అదుపులోకి తీసుకున్నా వెనక్కి తగ్గేది లేదని స్పష్టం చేసింది. సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే గైర్హాజరీలో ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్న అజింక్య షిండే ఈ ప్రకటన చేశారు. జ్ఞానేశ్ కుమార్ తొలగింపే తమ ప్రధాన లక్ష్యమని ఆయన ప్రకటించారు.



నాయకుడు లేని ఉద్యమం కేంద్రానికి కొత్త తలనొప్పి

వెనక్కి తగ్గని నిరసనకారులు

ఢిల్లీ ఆందోళనలపై సర్కారుకు కొత్త సవాల్!

ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా కోరుతూ అక్టోబర్ 10న ఢిల్లీలో జరిగిన నిరసనలను అడ్డుకున్న కేంద్ర ప్రభుత్వానికి ఇప్పుడు మరో సవాల్ ఎదురైంది. జంతర్ మంతర్ వైపు నిరసనకారులు వెళ్లకుండా భారీగా భద్రతా బలగాలను మోహరించినా, నాయకులపై ఆధారపడకుండా ఉద్యమంలో పాల్గొంటున్న యువతను మళ్లీ గుమిగూడకుండా ఎలా నియంత్రించాలన్నది అధికారులకు ప్రశ్నగా మారింది. నిరసనకు పిలుపునిచ్చిన సీజేపీ నేతలు అభిజీత్ దీప్కే, ఆశుతోష్ రంకా, సౌరవ్ దాస్‌లను విమానాశ్రయంలోనే అదుపులోకి తీసుకున్నా, క్షేత్రస్థాయిలో ఉద్యమంపై పెద్దగా ప్రభావం పడలేదని అధికారులు పేర్కొన్నారు.

ఢిల్లీ పోరు ప్రతిపక్ష నేతల అరెస్టులు!

నలుగురు మాజీ సీఎంలు నిర్బంధం

అదుపులో వేలాది మంది కార్యకర్తలు

నిరసనపై ఉక్కుపాదం...

భారీగా పోలీసుల మోహరింపు

ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని, ఓటర్ల జాబితా సవరణలో అక్రమాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలో చేపట్టిన సీజేపీ నిరసనపై పోలీసులు భారీ స్థాయిలో ఆంక్షలు విధించారు. శనివారం జంతర్ మంతర్ వైపు వెళ్లేందుకు ప్రయత్నించిన వారిని అడ్డుకున్నారు. దేశ రాజధాని వ్యాప్తంగా నిరసనకారులను అదుపులోకి తీసుకున్నారు.

ఆంక్షలు, అరెస్టులపై సుప్రీం ఆగ్రహం

మెట్రో నిలిపివేతపై నేడు కోర్టు విచారణ!

ఢిల్లీలో సీజేపీ నిరసనల సందర్భంగా మెట్రో రైళ్ల సేవలపై ఆంక్షలు, ప్రతిపక్ష నేతల నిర్బంధంపై సుప్రీంకోర్టు ఆదివారం ప్రత్యేక విచారణ చేపట్టనుంది. అక్టోబర్ 10న జరిగిన నిరసనల్లో వేల మందిని అదుపులోకి తీసుకున్న నేపథ్యంలో ఈ వ్యవహారం ప్రాధాన్యం సంతరించుకుంది. ప్రజా రవాణాను పూర్తిగా నిలిపివేయరాదంటూ అక్టోబర్ 9న ఇచ్చిన ఆదేశాలను అధికారులు ఉల్లంఘించారని ఒక పిటిషన్ ఆరోపించింది. మరో పిటిషన్ ప్రతిపక్ష నేతలు, న్యాయవాదులు, జర్నలిస్టుల నిర్బంధ చట్టబద్ధతను ప్రశ్నించింది.

ఢిల్లీ నిరసనకు రేవంత్ పిలుపు.. నేతలకు ఆహ్వానం

తెలంగాణ కాంగ్రెస్‌లో రాజకీయ సందడి నెలకొంది. ఈ నెల 12న ఢిల్లీలో ఏఐసీసీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న నిరసన కార్యక్రమంలో పాల్గొనాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పార్టీ ముఖ్యనేతలకు పిలుపునిచ్చారు. ఈ మేరకు రాష్ట్రానికి చెందిన ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో ఢిల్లీకి రావాలని ఆహ్వానించారు. లోక్‌సభ, రాజ్యసభ సభ్యులతో పాటు శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు ఈ కార్యక్రమానికి హాజరుకావాలని సీఎం సూచించారు. వీరితో పాటు వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు, టీపీసీసీ ముఖ్య నాయకులు కూడా నిరసనలో పాల్గొనాలని కోరారు. జాతీయ స్థాయిలో కాంగ్రెస్ చేపట్టనున్న ఈ ఆందోళనను విజయవంతం చేసేందుకు తెలంగాణ నుంచి పార్టీ శ్రేణులను సమీకరించే ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి. రాష్ట్ర నాయకత్వం మొత్తం ఢిల్లీకి తరలివెళ్లేలా సీఎం ఆహ్వానం పంపడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఏఐసీసీ నిరసనలో తెలంగాణ కాంగ్రెస్ నేతల భాగస్వామ్యం, పార్టీ ఐక్యతను చాటడంతో పాటు జాతీయ నాయకత్వానికి రాష్ట్ర పార్టీ మద్దతును తెలియజేయనుంది.



బస్తీమే సవాల్

యోగి వర్సెస్ అఖిలేశ్

అయోధ్య బరిలో తలపడదామా?

ఉత్తరప్రదేశ్ రాజకీయాల్లో అయోధ్య కేంద్రంగా బీజేపీ, సమాజ్‌వాదీ పార్టీ మధ్య మాటల యుద్ధం ముదిరింది. 2027 అసెంబ్లీ ఎన్నికల్లో అయోధ్య నుంచి పోటీ చేయాలని ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌కు సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ సవాల్ విసిరారు. దీనికి స్పందించిన యోగి, అఖిలేశ్ కూడా అయోధ్య నుంచి నామినేషన్ వేయాలని, తాను కూడా అక్కడి నుంచే పోటీ చేస్తానని ప్రకటించారు. బలరాంపూర్ జిల్లాలో రూ.800 కోట్లకు పైగా విలువైన 78 అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసిన సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేశారు. అయోధ్యలో ఇద్దరం ముఖాముఖి తలపడదామని యోగి సవాల్ విసిరారు. (వివరాలు 3లో..)

రాష్ట్రపతిపై వ్యాఖ్యలు.. రాహుల్‌పై పీయూష్ గోయల్ ఫైర్!

'ప్రజాస్వామ్యానికి మచ్చ' అంటూ విమర్శలు

లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ తీవ్ర విమర్శలు చేశారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ముపై రాహుల్ చేసిన వ్యాఖ్యలను తప్పుబడుతూ, ఆయన భారత ప్రజాస్వామ్యానికి మచ్చ అని వ్యాఖ్యానించారు. రాజ్యాంగ పదవుల్లో ఉన్నవారిని గౌరవించడం తెలియదని ఆరోపించారు. చట్టంపై అవగాహనతో పాటు పౌరుడిగా, ప్రతిపక్ష నేతగా తన బాధ్యతలను గుర్తించాలని హితవు పలికారు. రాష్ట్రపతిని కలిసిన సమయంలో రాహుల్ ప్రవర్తన అహంకారపూరితంగా ఉందని విమర్శించారు. రాష్ట్రపతి పట్ల చేసిన వ్యాఖ్యలకు రాహుల్ వెంటనే క్షమాపణ చెప్పాలని పీయూష్ గోయల్ డిమాండ్ చేశారు. (వివరాలు 3లో..)

ఎల్‌నినో ముప్పు.. తెలంగాణకు సీఎం అలర్ట్!

సంక్షోభాన్ని ముందే గుర్తించాలి

రాబోయే ఎనిమిది నెలలు కీలకం..

నీరు, విద్యుత్ పాదుపుపై ప్రత్యేక దృష్టి

ఎల్‌నినో ప్రభావంతో భవిష్యత్తులో ఎదురయ్యే సంక్షోభాన్ని ముందుగానే గుర్తించి, తెలంగాణలో తక్షణ కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం జూబ్లీహిల్స్ నివాసంలో ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షలో తాగునీరు, సాగునీరు, వ్యవసాయం, విద్యుత్ రంగాలపై ప్రత్యేకంగా చర్చించారు. పరిస్థితులు చేయిదాటకముందే అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు ప్రజలను అప్రమత్తం చేసి, సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధం చేయాలని స్పష్టం చేశారు.





తెలంగాణకు ఎల్‌నినో ముప్పు

సీఎం రేవంత్ రెడ్డి అలర్ట్!
సంక్షోభాన్ని ముందే గుర్తించాలి
రాబోయే 8 నెలలు కీలకం
నీరు, విద్యుత్ పొదుపుపై దృష్టి

ఎల్‌నినో ప్రభావంతో భవిష్యత్తులో ఎదురయ్యే సంక్షోభాన్ని ముందుగానే గుర్తించి, తెలంగాణలో తక్షణ కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం జూబ్లీహిల్స్ నివాసంలో ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షలో తాగునీరు, సాగునీరు, వ్యవసాయం, విద్యుత్ రంగాలపై ప్రత్యేకంగా చర్చించారు. పరిస్థితులు చేయిదాటకముందే అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు ప్రజలను అప్రమత్తం చేసి, సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధం చేయాలని స్పష్టం చేశారు.ఎనిమిది నెలలు అత్యంత కీలకంరాబోయే ఎనిమిది నెలలు ఎల్‌నినోప్రభావాన్ని ఎదుర్కోవడంలో కీలకమని సీఎం పేర్కొన్నారు. విద్యుత్ కొరత పెరిగే ప్రమాదం ఉందని, అవసరమైన విద్యుత్ కొనుగోలుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నామార్కెట్‌లో



సరఫరా పరిమితంగా ఉందని తెలిపారు. అందుబాటులో ఉన్న విద్యుత్‌ను పొదుపుగా వినియోగించాలని సూచించారు. విద్యుత్ ఆధారిత పనులను సాధ్యమైనంత వరకు తాత్కాలికంగా వాయిదా వేసే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సినిమా, మీడియా, కళా జాతలతో పాటు ఇతర ప్రచార మాధ్యమాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.పంటలు కాపాడేందుకు ముందస్తు చర్యలురైతులు సాగు చేసిన పంటల పరిస్థితిని అంచనా వేసి, పంట చేతికొచ్చే వరకు నీటి కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. చుక్క నీరు కూడా వృథా కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలోని సుమారు 215 మండలాల్లో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో కరువు మండలాల ప్రకటన, ఆర్థిక సాయం కోసం కేంద్రాన్ని కోరుతూ అసెంబ్లీలో తీర్మానం చేసిన విషయాన్ని గుర్తుచేశారు. రూ.20 వేల కోట్ల ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. వీబీజీరామ్‌జీ పథకం కింద 125 రోజుల ఉపాధికి అదనంగా మరో 50 రోజుల పని కల్పించాలని కేంద్రాన్ని కోరాలని సూచించారు. అవసరమైతే అదనపు పనిదినాల బాధ్యత తీసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.వార్‌రూమ్ ఏర్పాటు.. మంత్రులతో ప్రత్యేక భేటీఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులపై త్వరలో మంత్రులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి కీలక నిర్ణయాలు తీసుకుంటామని రేవంత్ రెడ్డి తెలిపారు. అవసరమైతే అఖిలపక్ష సమావేశం నిర్వహించే అంశాన్ని పరిశీలిస్తామన్నారు. దసరా తర్వాత గ్రామం నుంచి రాష్ట్రస్థాయి వరకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించేందుకు వార్‌రూమ్, టోల్‌ఫ్రీ నంబర్ ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యుత్ సరఫరాను ముఖ్యమంత్రి కార్యాలయ ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. ఈ సమీక్షలో ప్రభుత్వ సలహాదారు రామకృష్ణారావు, ఎంపీ వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, డీజీపీ సీవీ ఆనంద్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

రేడియల్ రోడ్ టెండర్లపై గురి!

₹ 600 కోట్ల నష్టమని విమర్శలు
టెండర్లు రద్దు చేయాలన్న కేటీఆర్



తెలంగాణలో రూ.3,296 కోట్ల రేడియల్ రోడ్-2 టెండర్ల వ్యవహారం రాజకీయ వివాదానికి దారితీసింది. బుద్వేల్ నుంచి కొడంగల్ వరకు గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ ప్రెస్ వే నిర్మాణానికి చేపట్టిన టెండర్లలో అక్రమాలు జరిగాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఈ వ్యవహారంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని కోరుతూ బహిరంగ లేఖ రాశారు. పనులను మూడు ప్యాకేజీలుగా విభజించి, తమకు అనుకూలమైన సంస్థలకు కట్టబెట్టారని విమర్శించారు. తక్కువ ధరకు బిడ్లు వేసిన సంస్థలను పక్కన పెట్టి, ఎక్కువ ధరలు కోట్ చేసిన కంపెనీలకు పనులు అప్పగించారని ఆరోపించారు. సాంకేతిక కారణాలను చూపుతూ ఇతర బిడ్డర్లను అనర్హులుగా ప్రకటించారని పేర్కొన్నారు.

రూ.600 కోట్ల నష్టంపై సమగ్ర విచారణ

టెండర్లలో ధరల వ్యత్యాసాల కారణంగా ప్రజాధనానికి సుమారు రూ.600 కోట్ల నష్టం వాటిల్లిందన్న ఆరోపణపై పూర్తిస్థాయి విచారణ జరపాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. రేడియల్ రోడ్ టెండర్లపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేసి, బిడ్డర్లు, అనర్హతలు, అంచనా వ్యయాలు, తుది కేటాయింపులు, కాంట్రాక్టులు పొందిన సంస్థల వివరాలను ప్రజలకు అందుబాటులో ఉంచాలని కేటీఆర్ కోరారు. టెండర్ల ప్రక్రియలో పారదర్శకత కోసం స్పష్టమైన నిబంధనలు రూపొందించాలని సూచించారు. సాంకేతిక అర్హతలపై నిర్ణయాలు తీసుకునే విధానం, బిడ్డర్లకు వివరణ ఇచ్చే అవకాశం, సాంకేతిక ఫలితాల తర్వాత ఆర్థిక బిడ్లు తెరిచే సమయంపై స్పష్టత ఉండాలని పేర్కొన్నారు. ప్రజాధనాన్ని కాపాడేందుకు టెండర్లను రద్దు చేసి, ఆరోపణలపై నిష్పక్షపాత విచారణ జరపాలని ముఖ్యమంత్రిని డిమాండ్ చేశారు. ఇవన్నీ కేటీఆర్ చేసిన ఆరోపణలు కాగా, వాటిపై అధికారిక విచారణలోనే వాస్తవాలు తేలాల్సి ఉంది.



వైభవంగా పూల పండుగ

రవీంద్రభారతిలో బతుకమ్మ సంబరాలు
సంప్రదాయాల నడుమ ఎంగిలిపూల బతుకమ్మ

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబరాలు హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో శనివారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలకు వందలాది మంది మహిళలు హాజరయ్యారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ పాటలు పాడుతూ ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. బతుకమ్మ పాటలతో రవీంద్రభారతి ప్రాంగణం సందడిగా మారింది. ఈ కార్యక్రమానికి మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు ముఖ్య అతిథులుగా హాజరై వేడుకలను ప్రారంభించారు. తెలంగాణ ఆడపడుచులందరికీ మంత్రులు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.మహిళల అభివృద్ధితో తెలంగాణకు సుభిక్షంఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ప్రకృతి ప్రసాదించిన పూలను దేవతగా కొలిచే అపురూపమైన పండుగ బతుకమ్మ అని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల సామూహిక జీవన విధానానికి, కష్టసుఖాలను కలిసి పంచుకునే ఐక్యతా భావానికి ఈ పండుగ ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రజల జీవితాల్లో సంతోషం నిండాలని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. తెలంగాణ సుభిక్షంగా వర్ధిల్లాలని, మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని కోరారు. మహిళలు ఆర్థికంగా మరింత బలోపేతం కావాలని, రాష్ట్రంలో సంతోషకరమైన వాతావరణం నెలకొనాలని మంత్రులు ఆకాంక్షించారు.



సమస్యల పరిష్కారమే లక్ష్యం.. బీటెక్ రవి



పులివెందుల: ప్రజల ఇబ్బందులను నేరుగా తెలుసుకుని, పరిష్కారానికి వేగంగా చర్యలు తీసుకోవడమే లక్ష్యంగా టీడీపీ పులివెందుల ఇన్ చార్జ్ బీటెక్ రవి ప్రజాదర్బార్ నిర్వహించారు. పులివెందులలోని పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించి, వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. పరిష్కారంలో జాప్యం జరగకుండా సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి, అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని సూచించారు. సమస్యల పరిష్కారం కోసం ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి రాకూడదని, అధికారులు బాధ్యతగా స్పందించాలని కోరారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని బీటెక్ రవి భరోసా ఇచ్చారు. పులివెందుల అభివృద్ధి, ప్రజల సంక్షేమానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలకు ప్రాధాన్యం ఇస్తానని తెలిపారు.

మున్సిపాలిటీ ఆదాయానికి

గండిపడొద్దు: రాచమల్లు

ప్రొద్దుటూరు: ఎగ్జిబిషన్ వేలం మొత్తాన్ని పూర్తిగా మున్సిపాలిటీకి చెల్లించిన తర్వాతే పనులు కొనసాగించేందుకు అనుమతించాలని మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి డిమాండ్ చేశారు. దొరసానిపల్లెలోని తన నివాసంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, ప్రస్తుత కూటమి ప్రభుత్వ హయాంలో టీడీపీ నాయకులు రూ.2.20 కోట్లకు ఎగ్జిబిషన్ వేలం దక్కించుకుని, కేవలం రూ.25 లక్షలే డిపాజిట్ చేశారని ఆరోపించారు. మిగిలిన మొత్తం చెల్లించకుండానే 12 రోజులుగా పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. పూర్తి చెల్లింపుల తర్వాతే పర్మ్ ఆర్డర్ ఇవ్వాలని మున్సిపల్ కమిషనర్ ను కోరారు. గ్రామీణ ప్రాంతంలో టీడీపీ నాయకుడు ప్రవీణ్ ఆధ్వర్యంలో జరుగుతున్న మరో ఎగ్జిబిషన్ పనులను నిలిపివేయాలని ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి కలెక్టర్ కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో రెండేళ్లు ఉచిత ప్రవేశంతో ఎగ్జిబిషన్ నిర్వహించామని గుర్తుచేస్తూ, భవిష్యత్తులో తమ పార్టీ అధికారంలోకి వస్తే మళ్లీ ఉచిత ప్రవేశం కల్పిస్తామని రాచమల్లు ప్రకటించారు.



విద్యారంగంలో సరికొత్త విప్లవం

బ్రిలియన్స్ ఏఐ ఆవిష్కరణ
హైదరాబాద్‌లో నేడు ప్రారంభం

విద్యార్థుల ప్రతిభను గుర్తించి, వారి విజయానికి అవసరమైన మార్గాన్ని చూపించడమే లక్ష్యంగా బ్రిలియన్స్ ఏఐ సరికొత్త సాంకేతిక పరిష్కారాలతో ముందుకొస్తోంది. విద్యాసంస్థల నిర్వహణ నుంచి పోటీ పరీక్షల సన్నద్ధత వరకు సమగ్ర సేవలందించే ఈ ఏఐ సాఫ్ట్ వేర్ ను అక్టోబర్ 11న హైదరాబాద్ లో ప్రారంభించనున్నారు. తెలంగాణ ప్రభుత్వ ఐటీ, పరిశ్రమలు, విద్యాశాఖ మంత్రి శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు. బ్రిలియన్స్ ఏఐ ద్వారా ఇప్పటికే 4,500 మంది విద్యార్థులు, 50,000కు పైగా టెస్టులు, 500కు పైగా విద్యాసంస్థలతో అనుసంధానం సాధించినట్లు సంస్థ వెల్లడించింది. ఐఐటీ, నీట్, బిట్స్ ఏటీ, ఐపీఎంఏటీ, సీఏ, క్లాట్ వంటి పరీక్షలకు వ్యక్తిగత శిక్షణ, ఏఐ ఆధారిత మాక్ టెస్టులు, విద్యార్థుల పనితీరు విశ్లేషణ, సందేహాల నివృత్తి వంటి సేవలు అందుబాటులో ఉంటాయి. అడ్మిషన్లు, ఫీజులు, హాజరు, పరీక్షల నిర్వహణతో పాటు విద్యా సంస్థల సమగ్ర నిర్వహణకు కూడా ఈ సాఫ్ట్ వేర్ తోడ్పడుతుంది.

తలసేమియా చిన్నారులకు ఎంపీ అవినాష్ రెడ్డి అండ

రూ.30 లక్షల చికిత్సకు సిఫార్సు లేఖ అందజేత

సింహాద్రిపురం: తలసేమియాతో బాధపడుతున్న ఇద్దరు చిన్నారులకు మెరుగైన వైద్యం అందించేందుకు కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి చొరవ తీసుకున్నారు. సింహాద్రిపురానికి చెందిన షేక్ ఆవిద్ హుస్సేన్ కుమారులు, 9, 8 ఏళ్ల చిన్నారులు ఈ వ్యాధితో బాధపడుతున్నారు. బెంగళూరులోని ఆసుపత్రిలో చికిత్స కోసం ఒక్కొక్కరికి రూ.15 లక్షల చొప్పున, మొత్తం రూ.30 లక్షలు అవసరమవుతాయని వైద్యులు తెలిపినట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు. ప్రధానమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సాయం పొందేందుకు దరఖాస్తు చేసుకోవాలని ఆసుపత్రి వర్గాలు సూచించడంతో, బాధిత తండ్రి ఎంపీని కలిసి తన కుటుంబ పరిస్థితిని వివరించారు. దీనిపై వెంటనే స్పందించిన అవినాష్‌రెడ్డి, ఆసుపత్రికి తన లెటర్ ప్యాడ్‌పై సిఫార్సు లేఖ అందజేశారు.





ఎస్ ఐఆర్ పై నిరసన..

సీఈసీ రాజీనామాకు డిమాండ్

తొలగించిన ఓట్లు పునరుద్ధరించాలని అఖిలపక్షాల ఆందోళనపులివెందుల: ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ ఐఆర్) ప్రక్రియలో పారదర్శకత లేదంటూ సీపీఐ, కాంగ్రెస్ నాయకులు నిరసన చేపట్టారు. పులివెందుల అంబేద్కర్ సర్కిల్ లో నిర్వహించిన ఆందోళనలో కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.తొలగించిన ఓటర్ల పేర్లను పునరుద్ధరించి, అర్హులందరికీ ఓటు హక్కు కల్పించాలని కోరారు. ఎస్ ఐఆర్ పేరుతో రాజకీయంగా వ్యతిరేకించే వర్గాల ఓట్లు తొలగిస్తున్నారని నేతలు ఆరోపించారు. దేశవ్యాప్తంగా సుమారు 13 కోట్ల ఓట్లు తొలగించారన్న అంశాన్ని ప్రస్తావిస్తూ, దీనిపై సమగ్ర పరిశీలన జరగాలని అన్నారు. నిరసనకారుల అరెస్టులు, నిర్బంధాలను అప్రజాస్వామిక చర్యలుగా అభివర్ణించారు. ఎన్నికల సంఘం స్వతంత్రంగా వ్యవహరించాలని, నియామక ప్రక్రియలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి స్థానం కల్పించాలని కోరారు.

స్థానిక సమరం.. వైసీపీ లీగల్ బ్యాటిల్

నామినేషన్ నుంచి కౌంటింగ్ వరకు అభ్యర్థులకు సాయం: సజ్జల



రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు లీగల్ సెల్ రక్షణ కవచంలా నిలవాలని పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన లీగల్ సెల్ సమావేశంలో మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియ మొత్తాన్ని న్యాయపరంగా పర్యవేక్షించే వ్యవస్థగా లీగల్ సెల్ పనిచేయాలని సూచించారు. 2024 ఎన్నికల తర్వాత కార్యకర్తలు తప్పుడు కేసులు, దాడులు, వేధింపులు ఎదుర్కొన్నారని, ఆ సమయంలో న్యాయవాదులు అండగా నిలిచారని గుర్తుచేశారు.

ఓటర్ల జాబితా, బీసీ రిజర్వేషన్లపై ప్రశ్నలు

ఎస్ ఐఆర్ తుది ఓటర్ల జాబితా విడుదలకు ముందే స్థానిక ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని సజ్జల విమర్శించారు. కొత్త ఓటర్లకు అవకాశం కల్పించకుండా ఎన్నికలు జరిపితే వారి హక్కులకు భంగం కలుగుతుందని అభిప్రాయపడ్డారు. బీసీ రిజర్వేషన్ల కమిషన్ నివేదికను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. నామినేషన్ల సమయంలో కుల ధ్రువీకరణ పత్రాలు, ఎన్ ఓసీలు, ఇతర ధ్రువపత్రాల విషయంలో ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.

గ్రామస్థాయి నుంచి న్యాయ వ్యవస్థ

ప్రతి గ్రామం నుంచి జిల్లా స్థాయి వరకు న్యాయవాదుల వివరాలను సేకరించి, సమస్యల వ్యవస్థ ఏర్పాటు చేయాలని సజ్జల సూచించారు.జిల్లా లీగల్ వార్‌రూమ్‌లు, నియోజక వర్గ టాస్క్ ఫోర్స్‌లు ఏర్పాటు చేసి, సమస్యలు తలెత్తిన వెంటనే రాష్ట్ర కార్యాలయానికి సమాచారం చేరేలా చర్యలు తీసుకోవాలన్నారు. అక్రమాలను ఆధారాలతో నమోదు చేసి, అవసరమైతే ఎన్నికల సంఘం, న్యాయస్థానాలను ఆశ్రయించాలని స్పష్టం చేశారు. సున్నిత ప్రాంతాలు, నామినేషన్ కేంద్రాలు, పోలింగ్ కేంద్రాలపై ముందస్తు దృష్టి పెట్టాలని కోరారు.

ఆంక్షలు, అరెస్టులపై
సుప్రీం ఆగ్రహం

■ మెట్రో నిలిపివేతపై నేడు కోర్టు విచారణ!



ఢిల్లీలో సీజేపీ నిరసనల సందర్భంగా మెట్రో రైళ్ల సేవలపై ఆంక్షలు, ప్రతిపక్ష నేతల నిర్బంధంపై సుప్రీంకోర్టు ఆదివారం ప్రత్యేక విచారణ చేపట్టనుంది. అక్టోబర్ 10న జరిగిన నిరసనల్లో వేల మందిని అదుపులోకి తీసుకున్న నేపథ్యంలో ఈ వ్యవహారం ప్రాధాన్యం సంతరించుకుంది. ప్రజా రవాణాను పూర్తిగా నిలిపివేయరాదంటూ అక్టోబర్ 9న ఇచ్చిన ఆదేశాలను అధికారులు ఉల్లంఘించారని ఒక పిటిషన్ ఆరోపించింది. మరో పిటిషన్ ప్రతిపక్ష నేతలు, న్యాయవాదులు, జర్నలిస్టుల నిర్బంధ చట్టబద్ధతను ప్రశ్నించింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీ, జస్టిస్ వి. మోహనలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్లను విచారించనుంది. ప్రజా రవాణా హక్కులు, వ్యక్తిగత స్వేచ్ఛపై న్యాయస్థానం పరిశీలన కీలకంగా మారింది.

అధికారులపై కోర్టు ధిక్కరణ పిటిషన్

న్యాయవాది శైలేంద్ర మణి త్రిపాఠి దాఖలు చేసిన పిటిషన్‌లో కేంద్ర హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్, ఢిల్లీ పోలీస్ కమిషనర్ అనురాగ్ కుమార్, ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ డి. తారాను ప్రతివాదులుగా పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాలను ఉద్దేశపూర్వకంగా ఉల్లంఘించారని ఆరోపిస్తూ అధికారులపై కోర్టు ధిక్కరణ చర్యలు తీసుకోవాలని కోరారు. నిరసనల నేపథ్యంలో మెట్రో స్టేషన్ల మూసివేత, రైళ్ల రద్దీపై గతంలో విచారణ సందర్భంగా న్యాయస్థానం ప్రజా రవాణాను పూర్తిగా నిలిపివేయవద్దని స్పష్టం చేసింది. ప్రజలను అనవసర ఇబ్బందులకు గురిచేయకూడదన్న కోర్టు ఆదేశాలు అమలయ్యాయా లేదా అన్నది విచారణలో తేలనుంది.

ప్రతిపక్ష నేతల నిర్బంధంపై మరో పిటిషన్

తృణమూల్ కాంగ్రెస్ రాజ్యసభ సభ్యురాలు, సీనియర్ న్యాయవాది మేనకా గురుస్వామి మరో పిటిషన్ దాఖలు చేశారు. నిరసనల సమయంలో ప్రతిపక్ష నేతలు, ఎంపీలు, న్యాయవాదులు, జర్నలిస్టులను ముందస్తుగా నిర్బంధించడాన్ని ఆమె సవాల్ చేశారు. పలువురిని ఇళ్ల నుంచే అదుపులోకి తీసుకున్నారని పిటిషన్‌లో పేర్కొన్నారు. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీతో పాటు తృణమూల్ నేతలు డెరిక్ ఓబ్రియన్, సాకేత్ గోఖలే, దోలా సేన్, ప్రతిమా మండల్‌లను కోర్టు ముందు హాజరుపరచాలని కోరారు. వారి నిర్బంధం చట్టవిరుద్ధమని ప్రకటించి విడుదలకు ఆదేశించాలని విజ్ఞప్తి చేశారు. శాంతియుత నిరసన హక్కును అణచివేయడానికి ముందస్తు నిర్బంధాన్ని ఉపయోగించరాదని పిటిషన్ వాదించింది.

రాజ్యాంగ హక్కులపై న్యాయపోరాటం

రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 కల్పించిన జీవించే హక్కు, వ్యక్తిగత స్వేచ్ఛను చట్టబద్ధమైన, న్యాయమైన ప్రక్రియ ద్వారానే పరిమితం చేయాలని పిటిషన్ పేర్కొంది. చట్టపరమైన ఆధారాలు లేకుండా నిర్బంధించడం రాజ్యాంగ హక్కులకు విరుద్ధమని వాదించింది. నిర్బంధం చట్టబద్ధతను పరిశీలించేందుకు హేబియస్ కార్పస్ పిటిషన్ కీలకమైన న్యాయపరమైన మార్గమని వివరించింది. నిరసనలు జరుగుతున్నాయనే కారణంతోనే ప్రతిపక్ష నేతలను నిర్బంధించలేరని పేర్కొంది. మరోవైపు, మెట్రో సేవలపై ఆంక్షలు సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా ఉన్నాయా అనే అంశంపైనా విచారణ జరగనుంది. అధికారుల చర్యలపై న్యాయస్థానం తీసుకునే నిర్ణయం ప్రజా రవాణా నిర్వహణ, నిరసనల హక్కులపై ప్రభావం చూపే అవకాశం ఉంది.

నెగ్గుతారా? తగ్గుతారా?

■ మోదీ సర్కారు మెడకు సీఈసీ గంట.. ■ ఎటూ తేల్చుకోలేక తంటా

■ జ్ఞానేశ్వర్‌కు రూట్లన్నీ క్లోజ్.. ఒత్తిడితో మోదీ పీకుతారా ఫ్యూజ్..!

■ నిరసనలతో అట్టుడుకుతున్న పోరాటం.. ప్రతిపక్షాల చెలగాటం



కొనసాగిస్తే విమర్శలకు సమాధానం చెప్పగలరా?

కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వ్యవహారం ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వానికి కొత్త రాజకీయ సంక్షోభంగా మారుతోంది. ఆయన రాజీనామా చేయాలంటూ ప్రతిపక్షాలు ఒత్తిడి పెంచుతున్న నేపథ్యంలో కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకోవాలన్నది కీలకంగా మారింది. గతంలో కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ విషయంలో ఎదురైన పరిస్థితికి, ఇప్పుడు జ్ఞానేశ్ కుమార్ వ్యవహారానికి మధ్య చాలా తేడా ఉంది. ఒకరిని పదవి నుంచి తప్పించడం ద్వారా రాజకీయ నష్టాన్ని పరిమితం చేయగలిగిన బీజేపీకి, మరో వ్యక్తి విషయంలో మాత్రం అటు కొనసాగించినా, ఇటు తప్పించినా ఇబ్బందులు తప్పని పరిస్థితి కనిపిస్తోంది. ధర్మేంద్ర ప్రధాన్‌కు ఒక లెక్క.. జ్ఞానేశ్‌కు మరో లెక్క! ధర్మేంద్ర ప్రధాన్‌పై గతంలో విద్యా రంగానికి సంబంధించిన యూజీసీ మార్గదర్శకాల విషయంలో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. విశ్వవిద్యాలయాల్లో వివక్ష నిరోధక చర్యలను విస్తరించే మార్గదర్శకాలపై విద్యార్థి వర్గాలతో పాటు బీజేపీలోని అగ్రవర్ణ వర్గాల నుంచి కూడా అభ్యంతరాలు వచ్చాయి. ఓబీసీ నాయకుడైన ప్రధాన్‌పై ఈ వ్యవహారంలో విమర్శలు పెరిగాయి. విద్యా విధానాలపై ఆర్ఎస్ఎస్, బీజేపీ అగ్రనాయకత్వం ప్రభావం ఉన్నప్పటికీ, ఆ వివాదానికి ఆయన బాధ్యత వహించాల్సి వచ్చింది. ఆయనను పదవి నుంచి తప్పించడం పార్టీకి పెద్ద రాజకీయ నష్టం కలిగించకపోవచ్చన్న అంచనాలు అప్పట్లో ఉన్నాయి. కానీ జ్ఞానేశ్ కుమార్ విషయంలో అలాంటి సులభమైన పరిష్కారం కనిపించడం లేదు.

జ్ఞానేశ్ కుమార్‌ను పదవిలో కొనసాగించినా బీజేపీకి ఇబ్బందులు తప్పవు. తనపై వస్తున్న విమర్శలను పటాపంచలు చేస్తూ, ఎన్నికల సంఘం నిష్పాక్షికంగా పనిచేస్తోందని ఆయన నిరూపించుకోవాల్సి ఉంటుంది. తదుపరి ఎన్నికల సమయంలో ఆయన వ్యవహరించే తీరు అత్యంత కీలకం కానుంది. ఆయనపై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణల్లో నిజం లేదని నిరూపించగలరా? ఎన్నికల సంఘం నిర్ణయాలపై ప్రజల్లో నమ్మకం పెంచగలరా? అనే ప్రశ్నలు ముందుకొస్తున్నాయి. విమర్శలు ఎదుర్కొంటున్న అధికారిని కాపాడేందుకు ప్రభుత్వం రాజకీయంగా మూల్యం చెల్లించినా, చివరకు ఆయన పనితీరుపై అనుమానాలు కొనసాగితే ఆ రక్షణ వల్ల ప్రయోజనం ఏమిటన్న చర్చ బీజేపీలోనూ ప్రాధాన్యం సంతరించుకునే అవకాశం ఉంది. ఇప్పటివరకు బీజేపీ బహిరంగంగా జ్ఞానేశ్ కుమార్‌కు మద్దతుగా నిలుస్తోంది. పార్టీకి అనుబంధంగా ఉన్న కొన్ని వర్గాలు కూడా ఆయనకు అనుకూలంగా ప్రదర్శనలు నిర్వహిస్తున్నాయి. హిందువుల ప్రయోజనాలను కాపాడే వ్యక్తిగా ఆయనను కీర్తించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. మరోవైపు, ధర్మేంద్ర ప్రధాన్ వ్యవహారంలో కనిపించినంత విస్తృతమైన ప్రజా వ్యతిరేకత ఈసారి లేదని బీజేపీ అంచనా వేస్తున్నట్లు తెలుస్తోంది. అందువల్ల వెంటనే నిర్ణయం తీసుకోవాల్సిన ఒత్తిడి తక్కువని భావిస్తోంది. అయినప్పటికీ, ప్రజల్లో ఎన్నికల సంఘంపై విశ్వాసం అనే అంశం రాజకీయ ప్రయోజనాల కంటే విస్తృతమైనది. జ్ఞానేశ్ కుమార్‌ను కొనసాగించినా, తప్పించినా బీజేపీకి రాజకీయపరమైన మూల్యం చెల్లించాల్సి రావచ్చన్నదే ఈ పరిణామాలు సూచిస్తున్నాయి. ఆయనను తప్పిస్తే అధికారుల స్వతంత్రతపై ప్రశ్నలు తలెత్తుతాయి. కొనసాగిస్తే ఎన్నికల సంఘం నిష్పాక్షికతపై వస్తున్న విమర్శలకు సమాధానం చెప్పాల్సి ఉంటుంది. ఒక నిర్ణయంతో వివాదం ముగిసిపోతుందన్న భరోసా కూడా లేదు. చివరకు ఎన్నికల సంఘం పనితీరుపై ప్రజలకు నమ్మకం కలగడమే కీలకం. ఆ నమ్మకాన్ని నిలబెట్టడం కేంద్రానికి, ఎన్నికల సంఘానికి ముందున్న అసలైన పరీక్ష.

తొలగించే అధికారం కేంద్రానికి లేదు!

జ్ఞానేశ్ కుమార్‌ను కేంద్ర ప్రభుత్వం నేరుగా పదవి నుంచి తొలగించలేదు. ప్రధాన ఎన్నికల కమిషనర్‌ను తొలగించేందుకు పార్లమెంటులో అభిశంసన ప్రక్రియ అవసరం. అయితే రాజకీయంగా బీజేపీ నాయకత్వం ఆయనపై ఒత్తిడి తెస్తే, ఆయన స్వచ్ఛందంగా పదవి నుంచి వైదొలిగే అవకాశం ఉంటుందన్నది ఈ వ్యవహారంలో మరో కోణం. అందుకే ఇది కేవలం ఒక అధికారిని కొనసాగించాలా, వద్దా అనే ప్రశ్న మాత్రమే కాదు. ఎన్నికల సంఘం స్వతంత్రత, ప్రభుత్వ వ్యవస్థల్లో పనిచేసే అధికారులపై రాజకీయ ప్రభావం వంటి అంశాలతో ముడిపడిన వ్యవహారంగా మారింది. జ్ఞానేశ్ కుమార్‌ను రాజీనామా చేయిస్తే ప్రభుత్వానికి మరో రకమైన సమస్య ఎదురవుతుంది. రాజకీయ నాయకత్వం కోరుకున్న విధంగా కాకుండా నిబంధనల ప్రకారం పనిచేయడానికి ప్రయత్నించే అధికారులకు అది ఎలాంటి సందేశం ఇస్తుందన్న ప్రశ్న తలెత్తుతుంది. రాజకీయ ఒత్తిళ్ల మధ్య రాజ్యాంగబద్ధ బాధ్యతలను నిర్వహించే అధికారులకు భవిష్యత్తులో స్వతంత్రంగా వ్యవహరించడం కష్టమవుతుందనే అభిప్రాయాలు వ్యక్తమయ్యే అవకాశం ఉంది. ముఖ్యంగా ఎన్నికల నిర్వహణలో ఈ పరిణామం ప్రభావం చూపవచ్చు. జ్ఞానేశ్ కుమార్ తర్వాత పచ్చే ప్రధాన ఎన్నికల కమిషనర్ కూడా ప్రస్తుత ఎన్నికల సంఘం మాదిరిగానే వ్యవహరిస్తారనే హామీ బీజేపీకి ఉండదు. అంతేకాకుండా, ఆయనను తప్పించిన నిర్ణయం రాజకీయ ఒత్తిడికి తలొగ్గినట్లుగా విమర్శలకు దారితీయవచ్చు.

రాష్ట్రపతిపై వ్యాఖ్యలు..
రాహుల్‌పై పీయూష్ గోయల్ ఫైర్!

'ప్రజాస్వామ్యానికి మచ్చ' అంటూ విమర్శలు



లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ తీవ్ర విమర్శలు చేశారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ముపై రాహుల్ చేసిన వ్యాఖ్యలను తప్పుబడుతూ, ఆయన భారత ప్రజాస్వామ్యానికి మచ్చ అని వ్యాఖ్యానించారు. రాజ్యాంగ పదవుల్లో ఉన్నవారిని గౌరవించడం తెలియదని ఆరోపించారు. చట్టంపై అవగాహనతో పాటు పౌరుడిగా, ప్రతిపక్ష నేతగా తన బాధ్యతలను గుర్తించాలని హితవు పలికారు. రాష్ట్రపతిని కలిసిన సమయంలో రాహుల్ ప్రవర్తన అహంకారపూరితంగా ఉందని విమర్శించారు. రాష్ట్రపతి పట్ల చేసిన వ్యాఖ్యలకు రాహుల్ వెంటనే క్షమాపణ చెప్పాలని పీయూష్ గోయల్ డిమాండ్ చేశారు.

'ఓట్ల చోరీ' ఆరోపణలపై వివాదం

అక్టోబర్ 9న ఇండియా కూటమి నేతలు రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసి, ఓట్ల చోరీ ఆరోపణలపై వినతిపత్రం సమర్పించారు. ఈ సమావేశం అనంతరం రాహుల్ గాంధీ మాట్లాడుతూ, ఎన్నికల అక్రమాల ఆరోపణలను రాష్ట్రపతి ఖండించకపోవడం తనను ఆశ్చర్యానికి గురిచేసిందని, ప్రతిపక్ష నేతలు చెప్పిన విషయాలను ఆమె అంగీకరించినట్లు భావించానని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలపై బీజేపీ అభ్యంతరం వ్యక్తం చేసింది. రాష్ట్రపతి దేశ అత్యున్నత రాజ్యాంగ పదవిలో ఉన్న వ్యక్తి మాత్రమే కాకుండా, సాయుధ దళాల సర్వ సైన్యాధ్యక్షురాలని గోయల్ గుర్తుచేశారు. రాహుల్ వ్యాఖ్యలు దేశంలోని 140 కోట్ల ప్రజలను అవమానించడమేనని ఆయన ఆరోపించారు.

కాంగ్రెస్ క్షమాపణ చెప్పాలని డిమాండ్

రాహుల్ గాంధీతో పాటు ఆయన వెంట రాష్ట్రపతిని కలిసిన ప్రతిపక్ష నేతలు కూడా తమ వైఖరికి క్షమాపణ చెప్పాలని పీయూష్ గోయల్ కోరారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సహా పార్టీ నాయకత్వం ఈ విషయంలో బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. సాయుధ దళాల సభ్యులకు, దేశ ప్రజలకు రాహుల్ క్షమాపణ చెప్పాలని అన్నారు. రాజ్యాంగ సంస్థలు తమ విధులను నిర్వర్తిస్తున్నప్పుడు వాటిని కించపరిచే వ్యాఖ్యలు చేయడం సరికాదని పేర్కొన్నారు. విదేశీ శక్తుల ఎజెండాను అనుసరిస్తున్నారంటూ రాహుల్‌పై విమర్శలు చేశారు. అయితే, ఇవి పీయూష్ గోయల్ చేసిన రాజకీయ ఆరోపణలు. రాష్ట్రపతి సమావేశం అనంతరం రాహుల్ చేసిన వ్యాఖ్యలతో బీజేపీ, కాంగ్రెస్ మధ్య రాజకీయ వివాదం మరింత ముదిరింది.

రాహుల్–విజయ్ భేటీ
కాఫీతో రాజకీయ మైత్రి!

■ చెన్నైలో గంటపాటు చర్చలు

■ నీలాంకరైలో ఆత్మీయ స్వాగతం



చెన్నైలో శనివారం ఆసక్తికర రాజకీయ పరిణామం చోటుచేసుకుంది. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధ్యక్షుడు, తమిళనాడు ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ సమావేశమయ్యారు. విజయ్ నివాసమైన నీలాంకరైకు చేరుకున్న రాహుల్‌కు ఆయన ఆత్మీయంగా స్వాగతం పలికారు. దాదాపు గంటపాటు సాగిన ఈ భేటీలో రాజకీయ అంశాలపై చర్చించారు. అయితే అధికారిక సమావేశం కంటే ఇద్దరు నేతల మధ్య కనిపించిన స్నేహపూర్వక వాతావరణమే అందరి దృష్టిని ఆకర్షించింది. రాజకీయ చర్చలతో పాటు వ్యక్తిగత సాన్నిహిత్యాన్ని చాటిన ఈ భేటీ సోషల్ మీడియాలోనూ ఆసక్తిని రేకెత్తించింది.

కాఫీ, టిరామిసుతో అభిమానుల సందడి

సమావేశం అనంతరం రాహుల్ గాంధీ, విజయ్ సమీపంలోని ఓ కేఫ్‌కు వెళ్లారు. అక్కడ కాపుచినో, టిరామిసు, కుకీలను ఆర్డర్ చేసుకున్నట్లు సమాచారం. ఇద్దరు నేతలు కేఫ్‌కు రావడంతో అభిమానులు, స్థానికులు చుట్టుముట్టారు. వారితో కూడా అవకాశం కల్పించారు. కెమెరాలు ఈ దృశ్యాలను బంధించగా, ఫొటోలు, వీడియోలు సామాజిక మాధ్యమాల్లో చర్చనీయాంశమయ్యాయి. అనంతరం రాహుల్ నగరంలోని ఓ హోటల్‌కు వెళ్లారు. అక్కడి నుంచి సాయంత్రం ఐలాండ్ గ్రౌండ్స్‌లో నిర్వహించనున్న 'ఛాత్రోన్ కీ గూంజ్' యువజన కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఎన్నికల తర్వాత కొత్త రాజకీయ సమీకరణాలు

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో హంగ్ పరిస్థితి ఏర్పడటంతో, అతిపెద్ద పార్టీగా అవతరించిన విజయ్ నేతృత్వంలోని టీవీకేకు కాంగ్రెస్ మద్దతు ప్రకటించింది. దీంతో చాలా కాలంగా డీఎంకేతో కొనసాగిన కాంగ్రెస్ రాజకీయ బంధం తెగిపోయి, టీవీకే ప్రభుత్వానికి మద్దతుగా కొత్త కూటమి ఏర్పడింది. ఈ నేపథ్యంలో రాహుల్ -విజయ్ భేటీకి రాజకీయ

ఢిల్లీ పోరు

■ ప్రతిపక్ష నేతల అరెస్టులు!

■ నలుగురు మాజీ సీఎంలు నిర్బంధం

■ అదుపులో వేలాది మంది కార్యకర్తలు

■ నిరసనపై ఉక్కుపాదం... భారీగా పోలీసుల మోహరింపు

ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని, ఓటర్ల జాబితా సవరణలో అక్రమాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలో చేపట్టిన సీజేపీ నిరసనపై పోలీసులు భారీ స్థాయిలో ఆంక్షలు విధించారు. శనివారం జంతర్ మంతర్ వైపు వెళ్లేందుకు ప్రయత్నించిన వారిని అడ్డుకున్నారు. దేశ రాజధాని వ్యాప్తంగా నిరసనకారులను అదుపులోకి తీసుకున్నారు. వీరిలో ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, పశ్చిమ బెంగాల్ మాజీ సీఎం మమతా బెనర్జీ, కేరళ మాజీ సీఎం పినరయి విజయన్, త్రిపుర మాజీ సీఎం మాణిక్ సర్కార్ ఉన్నారు. పోలీసుల మోహరింపు, బారికేడ్లతో నిరసనకారుల రాకపోకలను నియంత్రించారు.

విమానాశ్రయం నుంచి నేతల నిర్బంధం

సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే, నేతలు ఆశుతోష్ రంకా, సౌరవ్ దాస్ ఢిల్లీకి చేరుకున్న వెంటనే అదుపులోకి తీసుకున్నారు. విద్యార్థి సంఘం AISA నేతృత్వంలో దిల్లీ హాట్ సమీపంలో నిరసనకు ప్రయత్నించిన వారిని పోలీసులు వాహనాల్లో తరలించారు. కాంగ్రెస్, ఆప్, తృణమూల్ కాంగ్రెస్, వామపక్ష పార్టీలకు చెందిన పలువురు నేతలు కూడా నిర్బంధానికి గురయ్యారు. యూట్యూబర్ ధ్రువ్ రాఠీని గురుగ్రామ్‌లో అదుపులోకి తీసుకున్నారు. ఢిల్లీ మెట్రోలో 45 స్టేషన్ల గేట్లు మూసివేయడంతో పాటు 250కిపైగా రైళ్లను రద్దు చేశారు. జంతర్ మంతర్ చుట్టూ నాలుగు కిలోమీటర్ల పరిధిలో ఇంటర్నెట్ సేవలను నిలిపివేశారు.

అరెస్టులపై రాహుల్, కేజ్రీవాల్ ఆగ్రహం

చెన్నైలో ఉన్న రాహుల్ గాంధీ నిరసనకారులకు మద్దతుగా స్పందించారు. యువతను అరెస్టు చేసినా ప్రజాస్వామ్య పోరాటం ఆగదని పేర్కొన్నారు. ప్రధాని మోదీ ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీస్తున్నారని విమర్శించారు. కేజ్రీవాల్ దేశవ్యాప్తంగా యువత ఢిల్లీకి రావాలని పిలుపునిచ్చారు. ఎక్కడ అడ్డుకుంటే అక్కడే కూర్చొని ఆ ప్రాంతాన్ని జంతర్ మంతర్‌గా మార్చాలని కోరారు. సాయంత్రం విడుదలైన అనంతరం జైళ్లలో స్థలం సరిపోని పరిస్థితి వస్తుందని వ్యాఖ్యానించారు. మమతా బెనర్జీ కూడా నిరసనలపై ఆంక్షలను తీవ్రంగా తప్పుబట్టారు.

బీజేపీ సమర్థన.. ఇండియా కూటమి డిమాండ్లు

నిరసనలకు అనుమతి లేదని, ప్రజలకు ఇబ్బందులు కలిగించే చర్యలను అంగీకరించలేమని బీజేపీ నేత రవిశంకర్ ప్రసాద్ సమర్థించారు. వీధి నిరసనలతో కాకుండా పార్లమెంటు ద్వారానే పాలన సాగాలని పేర్కొన్నారు. మరోవైపు, రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఇండియా కూటమి సమర్పించిన వినతిపత్రంలో జ్ఞానేశ్ కుమార్ రాజీనామా, సర్ ప్రక్రియ నిలిపివేత, తొలగించిన 13.3 కోట్ల ఓటర్ల పేర్ల పునరుద్ధరణ, పేపర్ బ్యాలెట్లకు తిరిగి వెళ్లడం వంటి డిమాండ్లు ఉన్నాయి. ఎన్నికల కమిషనర్లకు జీవితకాల రక్షణ కల్పించే 2023 చట్టాన్ని రద్దు చేయాలని కూడా కోరారు. సోమవారం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని కలిసి వినతిపత్రం అందించాలని ప్రతిపక్ష కూటమి నిర్ణయించింది.

అరెస్టులతో ఉద్యమం ఆగదు

■ రోజూ జంతర్ మంతర్‌కు మార్చ్!

■ జ్ఞానేశ్ కుమార్ తొలగింపే లక్ష్యం

■ దేశవ్యాప్త నిరసనలకు సీజేపీ పిలుపు

ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను పదవి నుంచి తొలగించే వరకు ప్రతిరోజూ ఢిల్లీలోని జంతర్ మంతర్‌కు ర్యాలీలు నిర్వహిస్తామని కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ప్రకటించింది. ఓట్ల చోరీ, అధికార బీజేపీతో కుమ్మక్కయ్యారనే ఆరోపణలపై ఆయన రాజీనామా చేయాలని డిమాండ్ చేసింది. శనివారం ఢిల్లీలో పోలీసులు భారీగా నిరసనకారులను అదుపులోకి తీసుకున్నా వెనక్కి తగ్గేది లేదని స్పష్టం చేసింది. సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే గైర్హాజరీలో ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్న అజింక్య షిండే ఈ ప్రకటన చేశారు. జ్ఞానేశ్ కుమార్ తొలగింపే తమ ప్రధాన లక్ష్యమని ఆయన ప్రకటించారు.

దీప్కే నిర్బంధంపై నేతల ఆందోళన

ఢిల్లీకి చేరుకున్న వెంటనే అభిజీత్ దీప్కే, నేతలు ఆశుతోష్ రంకా, సౌరవ్ దాస్‌లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిరసనకారులపై పోలీసులు అమానుషంగా వ్యవహరించారని సీజేపీ నేతలు ఆరోపించారు. దీప్కేను ఎక్కడికి తరలించారో తెలియడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. మహారాష్ట్రలో ఆయన నాయనమ్మ మరణించినా, అంత్యక్రియలకు హాజరయ్యేందుకు అనుమతి ఇవ్వలేదని విమర్శించారు. అయితే పోలీసులు ఆయనను అంత్యక్రియలకు వెళ్లేందుకు అనుమతించినట్లు చెప్పినప్పటికీ, విడుదలపై స్పష్టత రాలేదని నేతలు పేర్కొన్నారు.

దేశవ్యాప్త ఉద్యమానికి పిలుపు

విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ ప్రధాన కార్యదర్శి సృజన్ భట్టాచార్య ఆదివారం నుంచి దేశవ్యాప్తంగా విద్యార్థుల నిరసనలు విస్తరిస్తాయని ప్రకటించారు.

నాయకుడు లేని ఉద్యమం

■ కేంద్రానికి కొత్త తలనొప్పి

■ వెనక్కి తగ్గని నిరసనకారులు

■ ఢిల్లీ ఆందోళనలపై సర్కారుకు కొత్త సవాల్!



ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా కోరుతూ అక్టోబర్ 10న ఢిల్లీలో జరిగిన నిరసనలను అడ్డుకున్న కేంద్ర ప్రభుత్వానికి ఇప్పుడు మరో సవాల్ ఎదురైంది. జంతర్ మంతర్ వైపు నిరసనకారులు వెళ్లకుండా భారీగా భద్రతా బలగాలను మోహరించినా, నాయకులపై ఆధారపడకుండా ఉద్యమంలో పాల్గొంటున్న యువతను మళ్లీ గుమిగూడకుండా ఎలా నియంత్రించాలన్నది అధికారులకు ప్రశ్నగా మారింది. నిరసనకు పిలుపునిచ్చిన సీజేపీ నేతలు అభిజీత్ దీప్కే, ఆశుతోష్ రంకా, సౌరవ్ దాస్‌లను విమానాశ్రయంలోనే అదుపులోకి తీసుకున్నా, క్షేత్రస్థాయిలో ఉద్యమంపై పెద్దగా ప్రభావం పడలేదని అధికారులు పేర్కొన్నారు. సుప్రీంకోర్టు విచారణ తర్వాత ప్రత్యామ్నాయ నిరసన స్థలంగా రామ్‌లీలా మైదాన్‌ను సూచించాలని ప్రభుత్వం ఆలోచించినా, నిర్వాహకులు దానిని కోరలేదని సమాచారం.

భద్రతా ఏర్పాట్లకు పరిమితులు

శనివారం తరహాలో భారీ భద్రతా ఏర్పాట్లను ప్రతిరోజూ కొనసాగించడం సాధ్యం కాదని అధికారులు భావిస్తున్నారు. నిరసనకారులను 24 గంటలకు మించి నిర్బంధంలో ఉంచడం చట్టపరంగా సమస్యాత్మకమని తెలిపారు. జంతర్ మంతర్‌కు వెళ్లే మార్గాల్లో బారికేడ్లు ఏర్పాటు చేసి, ప్రతి ప్రాంతంలో 20 నుంచి 30 మంది సాయుధ పోలీసులు, భద్రతా సిబ్బందిని మోహరించారు. పోలీసుల అభ్యర్థనతో దేశంలోని ప్రముఖ వాణిజ్య ప్రాంతాల్లో ఒకటైన కనాట్ ప్లేస్‌ను కూడా మూసివేశారు. అయితే, ఈ ప్రాంతాన్ని వరుసగా రోజులు మూసివేయడం సాధ్యం కాదని అధికారులు చెబుతున్నారు. నిరసనలను కేవలం శాంతిభద్రతల సమస్యగా కాకుండా, రాజకీయంగా పరిష్కరించాల్సిన అంశంగా చూడాల్సి ఉంటుందని అభిప్రాయపడ్డారు.

నాయకత్వం లేకున్నా ఉద్యమం

జూలై 20న జరిగిన గత నిరసనలో పలువురికి గాయాలైన నేపథ్యంలో ఈసారి అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. గతంలో గాయాలకు కారణమైన పెల్లెట్ గన్‌లను ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ అల్లర్ల నియంత్రణ పరికరాల నుంచి తొలగించారు. అయినప్పటికీ, హింస చెలరేగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేశారు. ఆప్, వామపక్ష యువజన సంఘాల కార్యకర్తలు కూడా నిరసనల్లో పాల్గొన్నారు. పశ్చిమ ఢిల్లీలోని పితంపురకు చెందిన న్యాయ విద్యార్థిని ఖుష్బూ మాట్లాడుతూ, నిరసనకు నాయకుడు తప్పనిసరి కాదని, తమ లక్ష్యం తమకు తెలుసని పేర్కొన్నారు. ప్రజల ఉద్దేశాన్ని అర్థం చేసుకోవాలని, భద్రత పేరుతో నిర్బంధించవద్దని ఆమె అభిప్రాయపడ్డారు.

రాష్ట్రాలకు కేంద్ర హోంశాఖ ఆదేశాలు

ఢిల్లీలోకి నిరసనకారులు చేరకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అక్టోబర్ 9న కేంద్ర హోంశాఖ అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు సూచించింది. ఢిల్లీ పోలీసులతో సమన్వయం చేసుకోవాలని కేంద్ర హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ ఆదేశించారు. నిరసనల వల్ల శాంతిభద్రతలకు తీవ్ర సమస్యలు తలెత్తే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. మరోవైపు, నిరసనకారులను నిరంతరం అడ్డుకోవడానికి భారీగా బలగాలను మోహరించడం సాధ్యం కాకపోవడం, చట్టపరమైన నిర్బంధ పరిమితులు అధికారులకు సవాలుగా మారాయి. రాబోయే రోజుల్లో ఉద్యమం మళ్లీ ఊపందుకుంటే ఎలా ఎదుర్కోవాలన్నదానిపై ప్రభుత్వం వ్యూహాన్ని రూపొందించాల్సిన పరిస్థితి ఏర్పడింది.

జనప్రియలో జనాగ్రహం



బిల్డర్‌పై కాలనీవాసుల పోరాటం!

మోతీనగర్‌లో మధ్యతరగతి కుటుంబాల ఆవేదన

స్థానిక ఎమ్మెల్యే జోక్యం చేసుకోవాలంటున్న వైనం

2012 నుంచి సమస్యలంటూ నివాసితుల ఆరోపణలు

హైదరాబాద్ మోతీనగర్‌లోని జనప్రియ మెట్రోపాలిటీస్ అపార్ట్‌మెంట్లలో నివసిస్తున్న కుటుంబాల ఆవేదన వర్ణనాతీతం. జీవితకాలం కష్టపడి సంపాదించిన డబ్బును వెచ్చించి సొంతింటి కలనెరవేర్చుకున్న మధ్యతరగతి ప్రజలు.. ఇప్పుడు కనీస సౌకర్యాల కోసం పోరాడాల్సిన దుస్థితి ఏర్పడిందని వాపోతున్నారు. 2012 నుంచి హ్యాండోవర్ ప్రక్రియకు సంబంధించిన సమస్యలు కొనసాగుతున్నాయని, బిల్డర్ రవీందర్‌రెడ్డి, ఆయన కుటుంబ సభ్యుల నిర్లక్ష్యంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. సొంతింట్లో ప్రశాంతంగా బతకాల్సిన తాము, ప్రతిరోజూ ఏదో ఒక సమస్యతో సతమతమవుతున్నామని కన్నీటిపర్యంతమవుతున్నారు.

నడక దారులేవీ..
నిత్యావసరాలకూ అవస్థలే!

సుమారు 1,405 మంది నివసిస్తున్న ఈ సముదాయంలో సురక్షితంగా నడిచేందుకు అవసరమైన మార్గాలు లేవని స్థానికులు చెబుతున్నారు. పిల్లలు, వృద్ధులు, మహిళలు రాకపోక్లలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీస నిత్యావసరాల కోసం దుకాణాలు లేక బయటకు వెళ్లాల్సి వస్తోందని పేర్కొంటున్నారు. నిర్మాణ సమయంలో ఇచ్చిన హామీలకు, ప్రస్తుతం ఉన్న పరిస్థితులకు పొంతన లేదని ఆరోపిస్తున్నారు. ఇన్ని కుటుంబాలు నివసిస్తున్న ప్రాంతంలో మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత ఎవరిదని ప్రశ్నిస్తున్నారు. తమ సమస్యలను ఎన్నిసార్లు ప్రస్తావించినా పరిష్కారం కనిపించడం లేదని వాపోతున్నారు.

ఓసీపై సందేహాలు.. అనుమతులపై ప్రశ్నలు!

అపార్ట్‌మెంట్‌కు ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ (ఓసీ) అందలేదని నివాసితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భవనాలకు సంబంధించిన అనుమతులు, ధ్రువపత్రాలపై అధికారులు స్పష్టత ఇవ్వాలని కోరుతున్నారు. మరోవైపు, ఎలాంటి అనుమతులు లేకుండా రహదారిపై బోర్‌వెల్ నిర్మాణం చేపడుతున్నారని, అమెనిటీస్ బ్లాక్ విక్రయానికి ప్రయత్నాలు జరుగుతున్నాయనే అనుమానాలు ఉన్నాయని ఆరోపిస్తున్నారు. 1405 అపార్ట్‌మెంట్లకు ఇప్పటి వరకు ఎలాంటి సౌకర్యాలు కల్పించకుండా.. ఇప్పుడు వాటిని రెనోవేట్ చేసి అమ్మడం విడ్డూరమంటున్నారు. కాలనీ వాసులకు ఎమినీటీస్ కల్పించామని.. సాక్షాత్తూ హైకోర్టును తప్పుదోవపట్టించారని వారంతా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతే కాకుండా రోడ్డుపై నిబంధనలకు విరుద్ధంగా బోర్ వెల్ వేస్తుంటే యంత్రాంగాలు చోద్యం చూడటం దారుణమంటున్నాయి. ఇప్పటికే బ్యాక్ గేట్ వద్ద కొందరు కుట్రతో చేసిన ప్రయత్నాన్ని కాలనీ వాసులు సమిష్టిగా అడ్డుకున్నారు.

ఎమ్మెల్యే జోక్యం చేసుకోవాలి..
అధికారులూ స్పందించాలి!

తమ గోడును స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయాలని జనప్రియ నివాసితులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఒక్కో వైపు నుంచి కొందరు కుట్రదారులు చేస్తున్న అరాచకాలను ఎమ్మెల్యే అడ్డుకోవాలని వారు కోరుతున్నారు. బిల్డర్ ను పిలిపించి మాట్లాడించి తమకు న్యాయం చేయాలని కాలనీ వాసులు కోరుతున్నారు. జీహెచ్ఎంసీ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి అసలు కాలనీ వాసులకు బిల్డర్ హైకోర్టుకు చెప్పినట్టుగా సౌకర్యాలు కల్పించాడా లేదా.. అన్నది వెరిపై చేయాలంటున్నారు. బిల్డర్‌పై తాము చేస్తున్న ఆరోపణలపై నిష్పక్షపాత విచారణ జరిపి, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.



బతుకమ్మ వేడుకల్లో లక్ష్మీ రాజగోపాల్

హైదరాబాద్ లో ఓయూ ఆర్ట్స్ కాలేజ్ ఎదుట బతుకమ్మ వేడుకల్లో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్ పర్సన్ కోమటిరెడ్డి లక్ష్మీ రాజగోపాల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థినులతో కలిసి బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఆమె, తెలంగాణ ఉత్సవాల్లో సాంస్కృతికతకు బతుకమ్మ కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. తెలంగాణ నినాదం మారుమోగిన ఉస్మానియా యూనివర్సిటీ ప్రాంగణంలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినులు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కొనసాగించడం శుభపరిణామని, యువత భాగస్వామ్యం అభినందనీయమని లక్ష్మీ రాజగోపాల్ అన్నారు.

అమావాస్య వేళ అగస్త్యేశ్వరాలయంలో రుద్రాభిషేకం వైభవం




ప్రొద్దుటూరు: అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రొద్దుటూరులోని శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం ప్రత్యేక పూజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. సాయంత్రం 6 గంటలకు ప్రదోష కాలంలో స్వామివారికి పంచామృతాలు, సుగంధ ద్రవ్యాలతో వైభవంగా రుద్రాభిషేకం జరిపించారు. అనంతరం సహస్రనామ భస్మార్చన, భస్మ హారతి నిర్వహించగా, అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చనలు శాస్త్రోక్తంగా సమర్పించారు. ఈ విశేష పూజలను దర్శించుకునేందుకు వందలాది మంది భక్తులు ఆలయానికి తరలివచ్చారు. స్వామివారిని, అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. భక్తుల రాకతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక సందడితో నిండిపోయింది. ఆలయ ఈవో కే.వీ. రమణ, చైర్మన్ వంగల నారాయణరెడ్డి, పాలక మండలి సభ్యుల పర్యవేక్షణలో అర్చకులు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అమావాస్య సందర్భంగా ఆలయంలో భక్తిమయ వాతావరణం నెలకొంది.



నేడు మునుగోడులో భారీ బతుకమ్మ సంబురాలు

మునుగోడు నియోజకవర్గంలో ఇవాళ సాయంత్రం 5 గంటలకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఆవరణలో నియోజకవర్గవ్యాప్తంగా మహిళలతో భారీ బతుకమ్మ వేడుకలు నిర్వహించనున్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రత్యేక ఆహ్వానం పలికింది. కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్ పర్సన్ కోమటిరెడ్డి లక్ష్మీ ప్రత్యేక అతిథిగా హాజరుకానున్నారు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కుటుంబ సమేతంగా వేడుకల్లో పాల్గొననున్నారు. అన్ని మండలాలు, గ్రామాల నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు కుటుంబ సభ్యులతో తరలిరావాలని నిర్వాహకులు కోరారు.

ప్రొద్దుటూరులో చెన్నకేశవ స్వామి సంబరాలు



ప్రొద్దుటూరు, అక్టోబర్ 10: ప్రొద్దుటూరు పాత మార్కెట్‌లోని మహాలక్ష్మి సమేత చెన్నకేశవ స్వామివారి ఆలయంలో 36వ వార్షిక దసరా మహోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఉత్సవ కమిటీ అధ్యక్షుడు అరవ చెన్నారెడ్డి, కోశాధికారి లేపూరు రామాంజనేయులు శనివారం విలేకరులకు ఈ వివరాలు వెల్లడించారు. ఉత్సవాల తొలిరోజు పాత బస్టాండ్‌లోని ఆంజనేయస్వామి ఆలయం నుంచి గంగాజల కలశాలను ఊరేగింపుగా తీసుకొచ్చి అంకురార్పణ కార్యక్రమం నిర్వహించనున్నారు. అనంతరం పది రోజుల పాటు అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరించి, ప్రత్యేక పూజలు చేపట్టనున్నారు. విజయదశమి సందర్భంగా శమీ దర్శనం, గ్రామోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు కమిటీ ఏర్పాట్లు చేస్తోంది. ఈ ఆధ్యాత్మిక వేడుకల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని నిర్వాహకులు కోరారు. మహోత్సవాల నిర్వహణపై జరిగిన సమావేశంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నేటి నుంచి తిరుచానూరులో పద్మావతి అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

తిరుపతి, అక్టోబర్ 10: తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో అక్టోబర్ 11 నుంచి 20వ తేదీ వరకు నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహించనున్నారు. ఉత్సవాల సందర్భంగా ప్రతిరోజూ మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు ఆలయంలోని శ్రీకృష్ణస్వామి ముఖమండపంలో అమ్మవారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. పాలు, పెరుగు, తేనె, చందనం, కొబ్బరినీళ్లు, వివిధ పండ్ల రసాలతో విశేష అభిషేకాలు సమర్పిస్తారు. అనంతరం సాయంత్రం ఊంజల్‌సేవ నిర్వహించనున్నారు. అక్టోబర్ 20న విజయదశమి సందర్భంగా రాత్రి 7.45 గంటలకు శ్రీ పద్మావతి అమ్మవారు విశేషంగా అలంకరించిన గజవాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శనమివ్వనున్నారు. నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో పది రోజుల పాటు కల్యాణోత్సవాన్ని రద్దు చేశారు.

నేటి నుంచి శ్రీశైలంలో దసరా మహోత్సవాలు

శ్రీశైలం, అక్టోబర్ 10: శ్రీశైల మహాక్షేత్రంలో అక్టోబర్ 11 నుంచి 20వ తేదీ వరకు దసరా మహోత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు దేవస్థానం ఏర్పాట్లు చేస్తోంది. ఈ విషయాన్ని ధర్మకర్తల మండలి అధ్యక్షుడు పోతుగుంట రమేష్‌నాయుడు, కార్యనిర్వహణాధికారి ఎం. శ్రీనివాసరావు వెల్లడించారు. ఉత్సవాల సందర్భంగా శ్రీభ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామివార్లకు నిత్య కైంకర్యాలు, ప్రత్యేక పూజలు పరిపూర్ణంగా నిర్వహించేలా చర్యలు చేపట్టారు. వైదిక కార్యక్రమాలన్నీ నిర్దిష్ట సమయాలకు అనుగుణంగా జరిగేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. లోకక్షేమం, ప్రజల శాంతిసౌభాగ్యాలను ఆకాంక్షిస్తూ సహస్ర చండీ పారాయణంతో కూడిన శతచండీ మహారుద్రయాగాన్ని నిర్వహించనున్నారు. ఉత్సవాల్లో భాగంగా అక్టోబర్ 19న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తరఫున స్వామి, అమ్మవార్లకు పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. .

సీజేపీ పోరాటానికి అడ్డంకులు.. ప్రజాస్వామ్యంపై దాడి




ఢిల్లీలో ఓటర్ల హక్కుల పరిరక్షణ కోసం సీజేపీ చేపట్టిన పోరాటాన్ని అడ్డుకోవడం అన్యాయమని తెలంగాణ రాష్ట్ర పేరెంట్స్ కమిటీ అధ్యక్షుడు షేక్ మహబూబ్ అలీ అభిప్రాయపడ్డారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో పారదర్శకతపై ప్రశ్నలు లేవనెత్తుతున్న సమయంలో, ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపే హక్కును కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో కమిటీ కోశాధికారి షేక్ మహ్మద్, సలహాదారు డాక్టర్ కె. దేవరాజ్‌తో కలిసి ఆయన మాట్లాడుతూ, ఓటర్ల జాబితా సవరణలో ఎన్నికల సంఘం అనుసరిస్తున్న విధానాలపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఫామ్6లో మార్పులు, అదనపు డిక్లరేషన్ అంశాలపై సమాధానాలు ఇవ్వాలని కోరారు. ఎస్ఐఆర్ కారణంగా అర్హులైన ఓటర్ల పేర్లు తొలగిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

యూఎన్ ఓ వ్యాఖ్యలపై భారత్ తీవ్ర అభ్యంతరం

అంతర్గత వ్యవహారాల్లో జోక్యమంటూ ఆగ్రహం

ఢిల్లీ నిర్బంధాలపై ఐక్యరాజ్యసమితి ఆందోళనను భారత్ తప్పుబట్టింది. శాంతియుత నిరసనల హక్కును గౌరవించాలని, నిరసనకారులపై పోలీసులు సంయమనం పాటించాలని ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల హైకమిషనర్ కార్యాలయం (ఓహెచ్ సీహెచ్ ఆర్) చేసిన వ్యాఖ్యలను న్యూఢిల్లీ వ్యతిరేకించింది. ఈ ఆందోళనలు భారత అంతర్గత వ్యవహారాల్లో అనవసర జోక్యమని 'ఇండియా ఎట్ యూఎన్' ఎక్స్ ఖాతా ద్వారా స్పష్టం చేసింది. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యమైన భారత్ లో శాంతియుతంగా సమావేశమయ్యే హక్కుకు రాజ్యాంగ రక్షణ ఉందని, చట్టపరమైన పరిష్కారాలకు న్యాయస్థానాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొంది. ఇతర ప్రాంతాల్లో జరుగుతున్న భారీ నిరసనల పైనా ఐక్యరాజ్యసమితి సమానంగా దృష్టి సారించాలని సూచించింది.



ప్రజా దర్బార్ లో ప్రజల సమస్యలు విన్న ఎమ్మెల్యే



ఎరువుల డీలర్లకు డీఏఈఎస్ఐ శిక్షణ



మహబూబాబాద్, సెప్టెంబర్ 19 (రాజ్య సంస్కరణ ప్రతినిధి): డీఏఈఎస్ఐ (డిప్లొమా ఇన్ అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ సర్వీసెస్ ఫర్ ఇన్‌పుట్ డీలర్స్) శిక్షణ తరగతిని మహబూబాబాద్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయ్‌చంద్ర శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా డీఏఈఎస్ఐ కార్యక్రమం ఉద్దేశాలను వివరించారు. ఎరువుల డీలర్లు ఈ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఏఓ తిరుపతిరెడ్డి, డీఈఎస్ఐ కార్యక్రమం ప్రెసిడెంట్ రాంచందర్‌రావు, కేవీకే మల్యాల డాక్టర్ సుహాసిని పాల్గొన్నారు. డీఏఈఎస్ఐ శిక్షణ పొందుతున్న ఎరువుల డీలర్లు కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు మున్సిపాలిటీలో ఫేస్ రికగ్నిషన్ హాజరు విధానం



ప్రొద్దుటూరు, అక్టోబర్ 10: మున్సిపల్ ఉద్యోగుల హాజరులో పారదర్శకత పెంచి, విధుల్లో సమయపాలనను మెరుగుపరిచేందుకు ప్రొద్దుటూరు పురపాలక సంఘం కొత్త సాంకేతిక విధానాన్ని తీసుకురానుంది. మున్సిపాలిటీలో పనిచేస్తున్న సుమారు 500 మంది ఉద్యోగులకు త్వరలో ముఖ గుర్తింపు ఆధారిత ఫేస్ రికగ్నిషన్ హాజరు విధానాన్ని అమలు చేయనున్నట్లు కమిషనర్ తూతిక శ్రీనివాస విశ్వనాథ్ తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చిరుకూరి ఆదేశాల మేరకు ఈ ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు.

ఉద్యోగుల ముఖాన్ని గుర్తించి హాజరు నమోదు చేసే ఈ విధానం ద్వారా విధులకు ఆలస్యంగా రావడం, హాజరు నమోదులో అక్రమాలకు అడ్డుకట్ట వేయవచ్చని అధికారులు భావిస్తున్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జీతభత్యాల చెల్లింపులు చేపట్టనున్నారు. ఈ విధానం అమలుతో ఉద్యోగుల్లో జవాబుదారీతనం పెరగడంతో పాటు మున్సిపల్ పరిపాలన మెరుగుపడి, ప్రజలకు నాణ్యమైన సేవలు అందుతాయని కమిషనర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

పట్టిసీమతో ఏపీకి జలభద్రత

చంద్రబాబుకు రైతుల ప్రశంసలు

500 టీఎంసీల గోదావరి జలాలు.. సీమకు భరోసా

అమరావతి, అక్టోబర్ 10: పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా 11 ఏళ్లలో 500 టీఎంసీల గోదావరి జలాలను కృష్ణా బేసిన్‌కు తరలించి సాగునీటి అవసరాలకు భరోసా కల్పించారని ముఖ్యమంత్రి చంద్రబాబును డెల్టా రైతులు, సాగునీటి సంఘాల ప్రతినిధులు ప్రశంసించారు. మంత్రి నిమ్మల రామానాయుడుతో కలిసి సచివాలయానికి చేరుకున్న రైతులు సీఎంను సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. గోదావరి వరద జలాలను కృష్ణా డెల్టాకు మళ్లించడం ద్వారా పొదుపైన కృష్ణా జలాలను శ్రీశైలం నుంచి రాయలసీమకు అందించే అవకాశం ఏర్పడిందని పేర్కొన్నారు. దీంతో వ్యవసాయంతో పాటు తాగునీటి అవసరాలు, పరిశ్రమలకు నీటి సరఫరాకు తోడ్పాటు లభించిందని తెలిపారు.

రైతుల ప్రశంసలపై స్పందించిన చంద్రబాబు, పట్టిసీమ ఆలోచన డెల్టా రైతుల కష్టాలను తగ్గించడంతో పాటు రాష్ట్ర సంపద సృష్టికి దోహదపడిందన్నారు. కృష్ణా జలాలను పొదుపు చేసి రాయలసీమలో సాగు, తాగునీటి అవసరాలతో పాటు కియా వంటి పరిశ్రమలకు నీరందించగలిగామని వివరించారు. సమగ్ర జల నిర్వహణతో ప్రాంతాల మధ్య నీటి అవసరాలను సమతుల్యం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.



ప్రభుత్వ వైద్యుల బకాయిలు వెంటనే చెల్లించాలి

పీఆర్సీ బకాయిల విడుదలకు ఏపీజీడీఏ డిమాండ్

